# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

గురువారం 8, జనవరి 2026


# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

✤ కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్, ప్రభాతవార్త**

జాతర మహోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలోని బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో కార్యనిర్వాహక అధికారి కార్యాలయంలో జాతర మహోత్సవ నిర్వహణపై ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి జిల్లా ఎస్పి నితిక పంత్, అదనపు ఎస్పి చిత్తరంజన్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 31 వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు జరిగే జాతర మిగతా 2లో..



## ప్రజల అవసరాల మేరకు
# మౌలిక సదుపాయాల కల్పన

☆ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ☆ మహిళ శక్తి సంఘాలకు పెట్రోల్ బంక్ మంజూరు

☆ శ్మశానవాటికలు, లైటింగ్ పనులకు శంకుస్థాపనలు

**మందమర్రి, జనవరి 7, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లాలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద తెలిపారు. బుధవారం మందమర్రి పట్టణంలో ఆర్టీసీ బస్సుల కార్యాచరణను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ ఎ. భాస్కర్ తదితరులతో కలిసి ప్రారంభించిన మంత్రి, ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా బస్టాండ్ ప్రాంతంలో అవసరమైన ఏర్పాట్లు చేస్తామన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంక్ మంజూరు చేసి 2-3 నెలల్లో సేవలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు. మందమర్రి-హైదరాబాద్ నేరుగా బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, చెన్నూరు నుంచి హైదరాబాద్‌కు నాలుగు బస్సులు, అలాగే చెన్నూరు-కాటారం-కాళేశ్వరం మార్గంలో బస్సు సేవలు విస్తరించనున్నట్లు మంత్రి తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో రహదారులు, మురుగు కాలువల నిర్మాణాలు చేపడుతున్నామని, అవసరమైన అటవీ అనుమతులతో పనులు వేగవంతం చేస్తామని చెప్పారు. ఆర్థికాభివృద్ధికి రూ.20 వేల కోట్ల బ్యాంకు లింకేజీ, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. శ్మశానవాటికలు, లైటింగ్ పనులకు శంకుస్థాపనలు రామకృష్ణాపూర్‌లో క్రిస్టియన్ శ్మశానవాటికలో రూ.15 లక్షలతో, ఆర్.ఆర్. నగర్‌లో హిందూ శ్మశానవాటికలో రూ.50 లక్షలతో అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో రూ.40 లక్షల వ్యయంతో నూతన టవర్ వాగన్ లైటింగ్ వాహనాన్ని ప్రారంభించారు. అమృత్ పథకం కింద రూ.40 కోట్లతో క్యాతనపల్లి మిగతా 2లో..



# సమస్యల పరిష్కారానికి ఉప ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే వినతి

**ఆసిఫాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:**

ఆసిఫాబాద్ నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని బుధవారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి హైదరాబాద్ ప్రగతి భవన్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టివిక్రమార్కను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాలకు కొండా లక్ష్మణ్ బాపూజి నామకరణం చేసినప్పటికీ కళాశాల వద్ద బోర్డును ఏర్పాటు చేయలేదని, కళాశాలకు సంబంధించిన వెబ్సైట్లోను కొండా లక్ష్మణ్ బాపూజి పేరును నమోదు చేయాలని కోరారు. అదే విధంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, వీటితో పాటు నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకవెళ్లినట్లు పేర్కొన్నారు. వీరి వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనుమాండ్ల జగదీష్ ఉన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహిస్తూనే ఉంటాం: జోగురామన్న

**ఆదిలాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:**

క్రీడాకారులకు తమ వంతుగా ప్రోత్సాహం అందించేందుకు గానూ క్రికెట్ టోర్నమెంట్ ల నిర్వహణకు సహకారం అందిస్తున్నట్లు మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న తెలిపారు. బుధవారం డైట్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న జోగు ఆశన్న భోజమ్మ స్మారకార్థం నిర్వహిస్తున్న ఏసీఎల్ క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ముందుగా తన తండ్రి జోగు ఆశన్న, తల్లి జోగు భోజమ్మ చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని ఛత్రపతి యూత్, భుక్తపూర్ జట్ల టాప్ వేసి తొలి మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాటింగ్, బౌలింగ్ చేసి క్రీడాకారులను ఉత్సహపరిచారు. అనంతరం నిర్వహకులు జోగు రామన్నను సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ జోగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడలను ప్రోత్సహించేలా మిగతా 2లో..





# మున్సిపాలిటీ ఓటరు జాబితాపై అభ్యంతరాల ఫిర్యాదులను పరిష్కరించాలి

✪ రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

**నిర్మల్ రూరల్, జనవరి 7, ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ ఓటర్ జాబితాల పై వచ్చిన అభ్యంతరాలను ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈనెల 12 వ తేదీ నాడు వార్డుల మిగతా 2లో..



# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

(మొదటిపేజీ తరువాయి)

మహోత్సవాన్ని విజయవంతం చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. భక్తులు సులభంగా దర్శనం చేసుకునేందుకు వరుస క్రమంలో వెళ్లేలా భారీ కేడ్లు ఏర్పాటు చేపట్టాలని, జాతరకు ప్రముఖులు వచ్చే అవకాశం ఉందని, జాతరకు వచ్చే వాహనాలు, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతరలో విద్యుత్ కోత లేకుండా విద్యుత్ శాఖ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు భక్తుల సౌకర్యార్థం బస్సులు నడపాలని, జాతరకు వచ్చే భక్తులకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. సింగరేణి అధికారులు జాతరకు వచ్చే భక్తుల కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని, జాతరలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని తెలిపారు. జాతరను విజయవంతం చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన మండల తహసిల్దార్ సూర్యప్రకాష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శంకరమ్మ, పంచాయితీ రాజ్, వైద్య ఆరోగ్య, విద్యుత్, దేవాదాయ శాఖల అధికారులు, జాతర నిర్వహణ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహిస్తూనే ఉంటాం: జోగురామన్న

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఎన్నికలు వస్తేనే పోటీలు పెట్టలన్న ఆలోచన తమది కాదని, గతంలోనూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేలా అనేక టోర్నమెంట్ లు నిర్వహించి వారి నైపుణ్యాలను కనబరిచేలా వేదికను అందించామన్నారు. జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో రానించేలా క్రీడాకారులకు తమవంతుగా సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా చూస్తూ క్రీడా స్ఫూర్తిని కనబరచాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అలాల్ అజయ్, సాజిదోద్దీన్, యూనీస్ అక్బానీ, మెట్టు ప్రలాద్ దమ్మపాల్, బుట్టి శివ, అన్నెలా వసంత్, ప్రశాంత్, నిర్వహకులు అయ్యుబ్, జెమిల్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఓటరు జాబితాపై అభ్యంతరాల ఫిర్యాదులను పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

వారిగా ఫోటో ఎలక్టరోల్స్ జాబితా ప్రచురించడంతోపాటు, 13వ తేదీన డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలను ప్రచురిస్తామని వివరించారు. 16వ తేదీన తుది పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రచురించి, పోలింగ్ కేంద్రాల వారిగా ఫోటో ఎలక్టరోల్స్ ప్రచురిస్తామని అన్నారు. జిల్లాల వారీగా ఓటరు జాబితాల పై వచ్చిన అభ్యంతరాల వివరాలను సమీక్షించారు. అభ్యంతరాల ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలించి, పరిష్కరించాలన్నారు. 2025 సంవత్సరం సంబంధించి 3వ సప్లిమెంటరీ ఓటరు జాబితా నవంబర్ 15 న విడుదలైందని, దాని ప్రకారం పట్టణాలలో వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా జనవరి 1న విడుదల చేశామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ఓటర్ జాబితా పై వచ్చిన అభ్యంతరాల ఫిర్యాదులను చర్చించారు. ఫిర్యాదులను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, నిర్మల్, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అవసరాల మేరకు

# మౌలిక సదుపాయాల కల్పన

(మొదటిపేజీ తరువాయి)

మున్సిపల్ పరిధిలో నిరంతర త్రాగునీటి సరఫరాకు పనులు చేపట్టి నాలుగు నెలల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో జరిగిన టీ-20 లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న మంత్రి, గ్రామీణ క్రీడాకారుల ప్రతిభ వెలికి తీయడమే లక్ష్యమని చెప్పారు. జనవరి 17న హైదరాబాద్‌లో తుది పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# సిరిచెల్మ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుకుందాం

**- ఆడే గజేందర్ - 52 లక్షల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం**

**ఇచ్చోడ, జనవరి 7, ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో ప్రతి గ్రామ పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని సిరిచెల్మ గ్రామన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుకుందామని ఆడే గజేందర్ అన్నారు. బుధవారం మండలంలోని సిరిచెల్మ గ్రామ పర్యటనలో భాగంగా గ్రామ పంచాయతీలో 52 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్‌లతో కలిసి భూమి పూజ చేసి ప్రారంభించారు. ముఖ్యంగా పాఠశాల ప్రహరి గోడ నిర్మాణానికి 10 లక్షలు, సిరిచెల్మ నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి 22లక్షలు, సీసీ రోడ్ల నిర్మాణానికి 20 లక్షలు కేటాయించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ సిరిచెల్మ గ్రామన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు కోమురం సత్యవతి కోటేశ్వర్, ఇచ్చోడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కళ్యాం నారాయణ రెడ్డి, ఇచ్చోడ మండల మార్కెట్ ఉప అధ్యక్షులు షేశేరావు చౌహాన్, సిరిచెల్మ సర్పంచ్ కాల రవిందర్, ఉప సర్పంచ్ అబ్దుల్ అజీమ్, సిరికోండ సర్పంచ్ దత్తు, ఉపసర్పంచ్, మన్కపూర్ సర్పంచ్ భీంరావు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించేందుకు భూమి పూజ చేస్తున్న ఆడే గజేందర్

# సైబర్ క్రైమ్‌కి గురైనప్పుడు టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయండి




మాట్లాడుతున్న ఎస్సై శ్రీకాంత్

**సారంగాపూర్, జనవరి 07, ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ డా జానకీ షర్మిల ఆదేశాల మేరకు మండలంలోని జొలి గ్రామంలో వివిధ అంశాల పైన బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ పట్ల అందరూ అవగాహన కల్గి ఉండాలని, ఎవరికి కూడా ఓటీపీ, పాస్వర్డ్‌లు తెలుపరాదని, ఫోన్‌కి వచ్చే అనుమానిత లింకులు, మెసేజ్‌లు ఓపెన్ చేయకూడదని తెలిపారు. సైబర్ నేరానికి గురైనపుడు వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కి కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. రోడ్డు భద్రత నియమాల పైన చర్చించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రణీత్ రెడ్డి, లింగరం, శ్రీలత, అనసూయ స్థానిక సర్పంచ్ కొమ్ము సురేందర్, ఉపసర్పంచ్ కుమ్మరి శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం

**బెల్లంపల్లి, జనవరి 07, ప్రభాతవార్త**

బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ మరియు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించ్నడ జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులకు హెల్మెట్, సీట్ బెల్టు వాడకంపై ప్రేమతో వివరించి దరింపజేయ విధంగా చెప్పాలని కోరడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు రోడ్డుపై నడిచేటప్పుడు, బస్సులలో ప్రయాణించేటప్పుడు మరియు ఆటోలలో ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంవిఐ కాసిం సాహెబ్, సిబ్బది, పాఠశాల, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



# క్యాతన్‌పల్లి అభివృద్ధికి ప్రత్యేక నిధులు

**- 40 లక్షల వ్యయంతో టవర్ వ్యాగన్ వాహనం ప్రారంభం**

**- 65లక్షలతో హిందూ స్మశాన వాటిక, క్రిస్టియన్ స్మశాన వాటికల నిర్మాణ పనులు ప్రారంభం: మంత్రి వివేక్**

రామకృష్ణాపూర్, జనవరి 7, ప్రభాతవార్త

క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించినట్లు రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు, భూ గర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారంఆయన డీ.సి.సి అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మున్సిపల్ కమిషనర్ గద్దె రాజులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో స్ట్రీట్ లైటింగ్ వ్యవస్థను పటిష్ఠం చేయుటకు 40 లక్షల రూపాయల వ్యయంతో నూతన టవర్ వాహనాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లైటింగ్ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని,ప్రతిరోజు పర్యవేక్షించాలని తెలిపారు. రామకృష్ణాపూర్ పట్టణంలో 3 సోలార్ లైట్లు మంజూరు అయ్యాయని తెలిపారు.మున్సిపల్ పరిధిలో లే అవుట్లను సక్రమంగా చేపట్టి రహదారులు,మురుగు కాలువలు ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.ప్రతి నివాసానికి నిరంతరాయంగా త్రాగునీటిని అందించేందుకు క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో అమృత్ పథకం క్రింద 40 కోట్ల రూపాయలతో త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు పనులు చేపట్టి 4 నెలల్లో పూర్తి చేసి త్రాగు నీరు అందజేస్తామని అన్నారు.



గద్దెరాగాడి ఆర్.ఆర్ నగర్‌లో 50 లక్షల రూపాయలతో హిందూ స్మశాన వాటిక,రామకృష్ణాపూర్ ఆర్.కె వన్ ప్రాంతం లో 15 లక్షల రూపాయలతో క్రిస్టియన్ స్మశాన వాటికలు నిర్మినాణానికిపనులు ప్రారంభించినట్లు తెలిపారు. వాటికల్లో అంతర్గత రహదారుల నిర్మాణం, వెయిటింగ్ హాల్,డ్రెస్సింగ్ రూమ్ పనులకు శంకుస్థాపన చేసినట్లు పేర్కొన్నారు.ప్రతి మనిషి మరణించిన తర్వాత గౌరవంగా పంపించేందుకు స్మశాన వాటిక అవసరమని, అన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో శంకుస్థాపన చేసిన హిందూ స్మశాన వాటిక పనులను 2 నెలలలో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో ప్రజల సౌకర్యార్థం లైటింగ్ ఏర్పాటు కొరకు మంజూరు చేసిన వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అన్ని వార్డులు, పబ్లిక్ ప్రాంతాలలో సోలార్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని తెలిపారు. మున్సిపాలిటీలలో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని, ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, క్యాతనపల్లి మాజీ చైర్ పర్సన్ జంగం కళ, నాయకులు గోపతి రాజయ్య, డీకొండ శ్యామ్ గౌడ్ అబ్దుల్ అజీజ్, గాండ్ల సమ్మయ్య, మహంకాళి శ్రీనివాస్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

## వార్త దినపత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

బెజ్జూర్, జనవరి 7, ప్రభాతవార్త

బెజ్జూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం వార్తా దినపత్రిక 2026 క్యాలెండర్లు ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్,ఏఓ నాగరాజ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రజలకు,ప్రభుత్వానికి వారధిలా వార్తలను ఎప్పటికప్పుడు చేరవేయడమే వార్తాపత్రికల బాధ్యతని వారన్నారు.ప్రజల సమస్యలను ప్రభుత్వానికి,ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు చరవేయడానికి దినపత్రికలు తోడ్పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ రాజన్న,ఏఈ సాయికుమార్,ఈసీ మురళీ,సర్పంచ్ కొడిపె శంకర్,పత్రిక విలేకరులు సామల తిరుపతి,కనుకుట్ల శ్రీనివాస్,బొజ్జ మహేష్,నాయకులు కొండ్ర నరేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## అంధుల జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ

**- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య**

నస్పూర్, జనవరి 07, ప్రభాతవార్త

అంధుల జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలకు జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా మాధ్యమిక విద్యాధికారి అంజయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ లతో కలిసి హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అంధుల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని అన్నారు. తన చిన్నతనంలోనే చూపును కోల్పోయి 17 సంవత్సరాల వయసులోనే తాను చదివిన పాఠశాలలో ప్రొఫెసర్ గా నియమించబడ్డాడని తెలిపారు. అంధుల తేలికగా చదివి, రాయగలిగే లిపి తయారు చేయడం కోసం అహర్నిశలు కృషి చేశాడని, చార్లెస్ బార్బియర్ తయారు చేసిన 12 చుక్కలను 6 చుక్కలకు తగ్గించి అవసరమైన రీతిలో పేర్చుతూ అక్షరాలు, పదాలు, అంకెలు, సంగీత చిహ్నాలను రూపొందించాడని తెలిపారు. విప్లవాత్మకమైన మార్పుతో 6 చుక్కలతో 250 గుర్తులు రూపొందించాడని, ప్రపంచవ్యాప్తంగా బ్రెయిలీ లిపికి గుర్తింపు వచ్చిందని తెలిపారు. దేశంలో బ్రెయిలీ గౌరవార్థం 2 రూపాయల నాణాన్ని అతని బొమ్మతో విడుదల చేసిందని, ప్రపంచవ్యాప్తంగా కొన్ని దేశాలు తమ దేశపు కరెన్సీపై లూయిస్ బ్రెయిలీ బొమ్మను ముద్రించి విడుదల చేసి గౌరవించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





సన్నాహక సమావేశంలో పాల్గొన్న టీఎన్జీవోస్ నాయకులు

## టీఎన్జీవోస్ కాలనీలో ముగ్గుల పోటీలు

**- విజేతలకు నగదు బహుమతులు**

**- ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహణ**

నస్పూర్, జనవరి 07, ప్రభాతవార్త

టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ కాలనీలో సంక్రాంతి సంబరాల నిర్వహణపై బుధవారం జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, కార్యనిర్వాహక అధ్యక్షుడు గుండేటి యోగేశ్వర్ సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా వచ్చే ఆదివారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ రోడ్డులోని వినాయక మండపం వద్ద మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ పోటీల్లో టీఎన్జీవోల కుటుంబ సభ్యులతో పాటు స్థానిక మహిళలు కూడా పాల్గొనవచ్చు. ప్రతిభ కనబరిచిన విజేతలకు వరుసగా రూ. 3000, రూ. 2000, రూ. 1000 నగదు బహుమతులు అందజేస్తారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు, పిల్లలకు ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు ఉంటాయి. ఆసక్తి గల మహిళలు తమ పేర్లను ముందుగానే నమోదు చేయించుకోవాలని కమిటీ సభ్యులు కోరారు. వివరాల కోసం ఎ. సునీత (70133 52118), పి. స్వర్ణలత (81795 67012), డి. కమల (94930 01468), వి. పద్మాంజలి (90105 00073)లను సంప్రదించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పొన్నమల్లయ్య, జిల్లా నాయకులు హబీబ్ హుస్సేన్, భూముల రామ్మోహన్, శ్రీపతి బాపూరావు, సైండ్ల మొండయ్య పాల్గొన్నారు. మహిళా బాధ్యులు అరుణ, సునీత, స్వర్ణ, రమాదేవి, పుష్పలతతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.



## పొలం బాట పట్టిన మందమర్రి శ్రీ చైతన్య పాఠశాల చిన్నారులు

**- దేశానికి వెన్నెముక రైతు - పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.రమేష్**

మందమర్రి, జనవరి 07, ప్రభాతవార్త

మందమర్రి శ్రీ చైతన్య పాఠశాలలోని యూకేజీ చిన్నారులకు వ్యవసాయం గురించి తెలియజేయడానికి, వరి నాట్లు వేయడం, పంట కోతలు వంటివి నేర్పుకోవడానికి పొలాల్లోకి తీసుకునివెళ్లి వ్యవసాయం పట్ల అవగాహన కార్యక్రమం పిల్లలకు ఏర్పాటు చేశామని ప్రిన్సిపాల్ యం.రమేష్ తెలిపారు. వృత్తులన్నిటిలోకి ప్రపంచ ఆకలి తీర్చే వ్యవసాయం అనేది చాలా గొప్పదని అలాంటి వ్యవసాయాన్ని నమ్ముకొని జీవిస్తున్న రైతులందరికీ మనం ఎప్పటికీ ఋణపడి ఉండాలని, దేశానికి వెన్నెముక రైతు అని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రవి, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జిలు నూకల సునీత, తిరుమల, ప్రీ ప్రైమరి ఉపాధ్యాయులు ఐ.హెప్సిబా, సునీతా, మంగ దేవి, లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలను సందర్శించిన ఎంపీడీవో రాజేశ్వర్

మందమర్రి, జనవరి 7, ప్రభాతవార్త



చిర్రకుంట, శంకర్‌పల్లి, సారంగపల్లి గ్రామ పంచాయతీలను మందమర్రి ఎంపీడీఓ రాజేశ్వర్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలను పరిశీలించి, మొక్కల సంరక్షణ, నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు.అనంతరం ఇందిరమ్మ గృహాల నిర్మాణాలను పరిశీలించి, పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి నాణ్యమైన ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని, పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# పోష్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**నస్పూర్, జనవరి 07, ప్రభాతవార్త**

ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హెరాస్ మెంట్ (పోష్) 2013 చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్, స్థానిక, అంతర్గత ఫిర్యాదుల కమిటీల ప్రతినిధులు కవిత, శివ కీర్తిలతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మహిళ ఉద్యోగులతో పోష్ చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పోష్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధం, నివారణ, పరిష్కారంపై తెలుసుకోవాలని, మహిళల సంక్షేమం కొరకు ఈ చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. జిల్లాలో స్థానిక, అంతర్గత ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేసి ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు తాము పని చేసే ప్రదేశాలలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఈ కమిటీలను సంప్రదించవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయిలో స్థానిక ఫిర్యాదుల కమిటీ కొనసాగుతుందని, కనీసం 10 మంది పని చేసే జిల్లా శాఖ కార్యాలయాలలో అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేసి జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయానికి వివరాలు తెలియజేసినట్లయితే ఆన్ లైన్ షీ బాక్స్ పోర్టల్ లో నమోదు చేయడం జరుగుతుందని, జిల్లాలో ఇప్పటివరకు 47 అంతర్గత ఫిర్యాదుల కమిటీలు కొనసాగుతున్నాయని తెలిపారు. అసంఘటిత రంగాలలో పని చేస్తున్న మహిళలు ఫిర్యాదు కొరకు స్థానిక కమిటీని సంప్రదించవచ్చని, ఈ కమిటీలలో ఫిర్యాదు చేసిన 90 రోజులలో విచారించిన తరువాత 10 రోజులలో ఫిర్యాదు నివేదికను సంబంధిత జిల్లా అధికారికి సమర్పించడం జరుగుతుందని, నివేదిక అందిన 6 నెలల సమయంలోగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఫిర్యాదులో తుది తీర్పు సంతృప్తికరంగా లేనట్లయితే అప్పీలు కొరకు ట్రిబ్యునల్/ న్యాయస్థానాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. లైంగిక వేధింపులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పని ప్రదేశాలను మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా కమిటీకి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఫిర్యాదులు చేసినట్లయితే సదరు ఫిర్యాదుదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటూ జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. సంఘటన జరిగిన 3 నెలల వ్యవధిలోగా ఫిర్యాదు చేయాలని, మహిళల సంక్షేమం కోసం హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ 181 ఏర్పాటు చేయడం జరిగిందని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం చట్టం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





నూతన ప్రజాప్రతినిధులకు సత్కరిస్తున్న వైద్య సిబ్బంది

## నూతన ప్రజాప్రతినిధులకు సత్కారం

**చింతలమానేపల్లి, జనవరి 7, ప్రభాతవార్త :**

మండలం లోని దిందా గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మాడవి నిర్మల, ఉపసర్పంచ్ వాగాడి శంకర్ లను పల్లె దవాఖాన వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, ప్రజారోగ్య పరిరక్షణలో సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. పల్లెదవాఖాన ద్వారా తల్లి–శిశు ఆరోగ్యం, టీకాలు, పోషణ, పరిశుభ్రత కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. నూతన సర్పంచ్, ఉపసర్పంచ్‌లు గ్రామ ఆరోగ్యాన్ని తమ ప్రధాన ప్రాధాన్యతగా తీసుకుంటామని తెలిపారు. పల్లెదవాఖాన అభివృద్ధికి అవసరమైన వసతులు కల్పించేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పాటుకు కలిసికట్టుగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శకుంతల, శారద, ఎంఎల్హెచ్‌పి సుచరిత, అంగన్వాడీ టీచర్ సుమిత్ర, ఆశ కార్యకర్తలు విమల, గిరిజతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్లను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎంపీడీఓ

**బెజ్జూర్, జనవరి 7,ప్రభాతవార్త:**

బెజ్జూర్ మండలంలోని కుష్ణపల్లి గ్రామంలో బుధవారం ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణ దశలను బట్టి బిల్లులు చెల్లిస్తామని పేర్కొన్నారు. వారితోపాటు ఏపీఓ రాజన్న, సర్పంచ్ వడ్డేపల్లి లావణ్య శ్రీనివాస్, కార్యదర్శి రోజా, డీలర్ గడ్డం రాజేశ్ వున్నారు.

## తలాయిలో గ్రామీణ క్రీడలు ప్రారంభం

**బెజ్జూర్, జనవరి 7,ప్రభాతవార్త:**

మండలంలోని తలాయి గ్రామంలో దండే విఠల్ యువసేన ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ రాచకొండ శ్రీవర్ధన్ వీటిని ప్రారంభించారు. ఈనెల 10 వరకు ఈ పోటీలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.25 వేలు, ద్వితీయ రూ.15 వేలు, తృతీయ రూ.10 వేలతో పాటు షీల్డులు అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సాయికిరణ్, కొడిపే శంకర్, గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడలను ప్రారంభిస్తున్న నాయకులు



## ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతం చేయాలి: ఎంపిడిఓ

**పెంచికల్ పేట్, జనవరి 7, ప్రభాతవార్త :**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆల్బర్ట్ బుధవారం ఎల్లూర్, ఎల్కపల్లి, బొంబాయిగూడ గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను సర్పంచులతో కలిసి పరిశీలించారు. ఇళ్లు మంజూరై 45 రోజుల్లో పనులు ప్రారంభించని లబ్ధిదారుల ఇండ్లను రద్దు చేసి ఇతరులకు కేటాయిస్తామని తెలిపారు. పనులు ప్రారంభించిన వారు నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చప్పిడి రవి, పొట్టే ఉమా, భక్తు రాంచందర్ హౌసింగ్ ఏఈ అక్షి త, కార్యదర్శులు చంద్ర శేఖర్, చంద్రయ్య, నరేష్, రాకేష్ పాల్గొన్నారు.

## గ్రామ కార్మికుల జీతభత్యాలపై తొలి సంతకం

**సారంగాపూర్, జనవరి 07, ప్రభాతవార్త:**

మండలంలోని కౌట్ల(బి) గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలపై సర్పంచ్, ఉపసర్పంచ్ తొలి సంతకాలు చేశారు. గ్రామ పరిపాలన ప్రారంభమైన తర్వాత మొదటిసారిగా జీతభత్యాల చెక్కులపై సర్పంచ్ బల్గూరి అజయ్, ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి సంతకాలు చేశారు. గ్రామపరిశుద్ధ కార్మికులు మండలంలోని అందరికంటే ముందుగా తమకు జీతాలు అందిస్తున్న సర్పంచ్, ఉపసర్పంచ్, కార్యదర్శికు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో సన్మాన వేడుక

**పెంచికల్ పేట్, జనవరి 7, ప్రభాతవార్త :**

ఎంపీయుపిఎస్ బొంబాయిగూడ పాఠశాలలో హెడ్ మాస్టర్ హల్యాదేవి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పొట్టే ఉమా, పాలకవర్గం సభ్యులకు బుధవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాలువాలతో సత్కారించి పుష్పగుచ్ఛలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## శబరికి బయలుదేరిన స్వాములు

**ఆసిఫాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:**

41 రోజుల మండల దీక్ష అనంతరం పట్టణానికి చెందిన పలువురు అయ్యప్ప స్వాములు బుధవారం శబరిమలకు బయలుదేరారు. అంతకుముందు అయ్యప్ప స్వామి ఆలయంలో రెబ్బెనకు చెందిన గురుస్వామి సూర్య భాస్కర శర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకుడు నగేష్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాములకు ఇరుముడి కట్టారు. అనంతరం స్వాములకు, భక్తులకు ఆలయ వద్ద బిక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జైనూర్ సిఐ రమేష్, లింగాపూర్ ఎస్సై గంగన్న, గురుస్వాములు సంతోష్, మడావి శ్రీనివాస్, ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు కాంద్ర కిషన్, ఆలయ కమిటీ అధ్యక్షుడు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## 9,11 తరగతి నవోదయ ప్రవేశపరీక్ష హాల్‌టికెట్లు విడుదల

**కాగజ్‌నగర్ రూరల్, జనవరి 7, ప్రభాతవార్త**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని పీ.ఎం శ్రీ జవహర్ నవోదయ కాగజ్‌నగర్ విద్యాలయంలో 9,11వ తరగతిలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశం కోసం నిర్వహించే ప్రవేశ పరీక్ష హాల్‌టికెట్లను నవోదయ విద్యాలయ సమితి విడుదల చేసినట్లు కాగజ్‌నగర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ తెలిపారు. ఫిబ్రవరి 7వ తేదిన జరిగే పరీక్షకు సంబంధించి హాల్‌టికెట్లను సంబంధిత వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.



సర్పంచ్ రవళిను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

## కస్తూరిభా పాఠశాలను సందర్శించిన జాం సర్పంచ్

**సారంగాపూర్, జనవరి 07, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలను జామ్ సర్పంచ్ కరిపె రవళి సందర్శించారు. ఆమెకు ఎస్ఓ అన్నపూర్ణ, పాఠశాల సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సన్మానించారు. సర్పంచ్ పాఠశాలను కలియతిరిగి చలికాలం కాబట్టి ఆడపిల్లలకు సరైన సౌకర్యాలు ఉన్నాయా, లేవా అని అడిగి తెలుసుకున్నారు. లేనట్లయితే తనకు తెలియజేస్తే సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలలో వసతుల కల్పనకు కృషి చేస్తా

**- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**- ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ**

**నేరడిగొండ, జనవరి 7, ప్రభాతవార్త:**

పాఠశాలలో వసతుల కల్పనకు కృషి చేస్తానని, పాఠశాలలో చదివే అందరూ నా బిడ్డలే ఏ సమస్య ఉన్న అండగా ఉంటానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం నెరడిగొండ మండలం కుంటాల గ్రామంలోని ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. పాఠశాల విద్యార్థినిలు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంజూరైన రూ. 10 లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థిని మాట్లాడుతూ మా పాఠశాలకు అడిగిన వెంటనే సౌకర్యాలు ఎమ్మెల్యే కల్పించారని, ప్రోగ్రాంలకు స్టేజ్ లేదని కోరితే తక్షణమే స్టేజి నిర్మించారని, కోతుల బెడద ఎక్కువ ఉందని కోరితే తక్షణమే ఫెన్సింగ్ ఏర్పాటు చేయించారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ప్రతీ పాఠశాలలో చదివే బిడ్డలు నా బిడ్డలే అని, పాఠశాలలో ఉన్న సమస్యలు అన్నీ తీర్చే బాధ్యత తీసుకుంటానని అన్నారు. విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పిల్లలకు స్వయంగా వడ్డించి, వారితో ముచ్చటిస్తూ భోజన నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**





**నస్పూర్, జనవరి 07, ప్రభాతవార్త**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాల ప్రకటన, నామినేషన్ కేంద్రాలు, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ చేపట్టాలని తెలిపారు. ఎన్నికల అధికారులకు విధుల కేటాయింపు, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు ఇతర ప్రతి అంశంపై పర్యవేక్షించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం పరిధిలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఫోటో ఓటరు జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాల వివరాల ప్రకటన, పోలింగ్ కేంద్రాల వారీగా ఫోటో ఓటరు జాబితాల ప్రకటనపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ జాబితాలో ఉండేలా పర్యవేక్షించాలని, ఒకే కుటుంబానికి చెందిన అర్హత గల ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా చూడాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 117 మున్సిపాలిటీలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లలో 2వ సాధారణ ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్, 4 మున్సిపాలిటీలలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించి అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పోలింగ్ కేంద్రాల జాబితా, ఫోటో ఓటర్ జాబితాలను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రం, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా అధికారుల సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్‌లో గ్రామీణ క్రీడాకారుల ప్రతిభ వెలికితీసేందుకు టీ-20 లీగ్ టోర్నమెంట్

**రామకృష్ణాపూర్, జనవరి 07, ప్రభాతవార్త**

గ్రామీణ క్రికెట్ క్రీడాకారుల ప్రతిభ వెలికి తీసేందుకు వెంకటస్వామి మెమోరియల్ చేపట్టిన టీ-20 లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి అన్నారు. బుధవారం రామకృష్ణాపూర్ పట్టణంలోని సింగరేణి ఠాగూర్ స్టేడియంలో కాక వెంకట స్వామి మెమోరియల్ చేపట్టిన టీ20 లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను డి.సి.సి అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌లతో కలిసి ప్రారంభించారు. వివేక్ మాట్లాడుతూ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల నుండి క్రీడాకారుల ప్రతిభ వెలికి తీసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 2 సంవత్సరాల క్రితం పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో టోర్నమెంట్ ప్రారంభించినట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రస్థాయిలో నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో దాదాపు 500 మందికి పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ నెల 17న హైదరాబాద్ లోని జింఖానా మైదానంలో తుది పోటీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తితో పోటీలలో పాల్గొని క్రీడాకారులకు ఏకాగ్రత పెరగ బోతుందని తెలిపారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో స్టేడియం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో సియం కప్ నిర్వహణకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సమయంలో ప్రజలలో శారీరక శ్రమ తగ్గిందని, తద్వారా అనారోగ్యాలకు గురవుతున్నారని, అంటు వ్యాధులను తట్టుకునే శక్తిని కోల్పోతున్నారని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులైన మధుమేహం, రక్తపోటులకు గురై చిన్న పనులకు అలసిపోతున్నారని తెలిపారు. ఆటలు, క్రీడల ద్వారా ప్రతి ఒక్కరు శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం పొందుతారని, ఆత్మస్థైర్యం పెంపొందుతుందని తెలిపారు. నాయకత్వ లక్షణాలు, స్నేహభావం అలవాడతాయని అన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**- ఆశీర్వదించిన వృద్ధులు**

**నస్పూర్, జనవరి 07, ప్రభాతవార్త**

మంచిర్యాల నగర పాలక సంస్థ పరిధిలోని శ్రీరాంపూర్‌కు చెందిన శ్రీపతి రాములుకల్పన దంపతులు తమ కుమార్తె శ్రీపతి కీర్తి జన్మదినాన్ని బుధవారం వినూత్నంగా నిర్వహించి సేవా గుణాన్ని చాటుకున్నారు. ఆర్భాటాలకు పోకుండా స్థానిక సాయి దృష్టి అందుల పాఠశాల, వృద్ధాశ్రమంలోని వృద్ధులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి పదిమందికి స్ఫూర్తిగా నిలిచారు. హైదరాబాద్‌లో విద్యాభ్యాసం చేస్తున్న తమ ఏకైక కుమార్తె ఈ వేడుకకు స్వయంగా హాజరు కాలేకపోయినప్పటికీ, తల్లిదండ్రులు ఆమె పేరిట ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టడం విశేషం. ప్రస్తుత కాలంలో శుభకార్యాలను బంధుమిత్రుల మధ్య వేల రూపాయలు ఖర్చు చేస్తూ ఆడంబరంగా జరుపుకోవడం పరిపాటిగా మారింది. అటువంటి విలాసాలకు దూరంగా, సమాజంలో నిరాదరణకు గురైన వృద్ధుల మధ్య కుమార్తె పుట్టినరోజును జరపడం పట్ల పలువురు ప్రశంసలు కురిపించారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులు శ్రీపతి కీర్తికి శుభాకాంక్షలు తెలుపుతూ, ఆమె నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని నిండు మనసుతో దీవించారు. ఈ సందర్భంగా శ్రీపతి రాములుకల్పన దంపతులు మాట్లాడుతూ తమ కుమార్తె జన్మదినాన్ని వృద్ధాశ్రమంలో నిర్వహించడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన రీతిలో నిరాశ్రయులైన వృద్ధులకు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ఇలాంటి చిన్న ప్రయత్నాలు ఎందరో జీవితాల్లో వెలుగులు నింపుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న శ్రీపతి రాములుకల్పన దంపతులు

### కొలిచిన భక్తులకు కొంగుబంగారం..

# భీమన్న దేవాలయం

## నేటి నుంచి ప్రారంభం కానున్న జాతర ఉత్సవాలు

**తిర్యాని, జనవరి 07, ప్రభాతవార్త:**

తిర్యాని మండలంలోని దంతనపల్లి అటవీ ప్రాంతంలో గల అయ్యాక్ భీమన్న దేవాలయం కొలిచిన భక్తులకు కొంగుబంగారంగా విరాజిల్లుతుంది. దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న ఈ ఆలయానికి తిర్యాని మండలంలోని భక్తులే కాకుండా ఉమ్మడి జిల్లాలోని కొలాం ఆదివాసీ గిరిజనులతో పాటు మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు చెందిన ఆదివాసీలు కూడా ఇక్కడి దేవాలయానికి వచ్చి తమ మొక్కులను చెల్లించుకుంటారు. కాగా అత్రం కోలాం గిరిజనుల వంశీయుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ దేవాలయంలో గల భీమన్న దేవునికి మొక్కులు చెల్లించుకుంటే తమ ఎంతటి బాధలైనా ఇట్టే తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ప్రతి సంవత్సరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కోలాం గిరిజన సంప్రదాయ బద్ధంగా వార్షికోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ సంవత్సరం వార్షిక ఉత్సవాలు గురువారం నుండి ప్రారంభం కానున్నాయి. మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా అగ్నిదేవుడు, గాలి దేవుడు, భీమన్న దేవున్నీ గంగ స్నానానికి తీసుకువెళ్లి మళ్ళీ వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రవేశం నిర్వహిస్తారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమం మూడు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. బేటీ కార్యక్రమాన్ని నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత. ఇందులో భాగంగా నూతన వధూవరులు మట్టితో దేవుని ప్రతిరూపాలు తయారు చేసి వాటికి ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం ఆత్రం వంశానికి చెందిన పెద్దలకు కొత్త కోడళ్ళను పరిచయం చేస్తారు. అప్పటి నుండి వారందరని ఆత్రం వంశీయుల కోడళ్ళుగా గుర్తిస్తారు. ఈ సందర్భంగా క్రీడా పోటీలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అలాగే విత్తనాలు వేసే సమయంలో ఆ విత్తనాలను దేవుని ముందు ఉంచి పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి ఆ తర్వాత విత్తనాల తీసుకెళ్లి పంటలు వేసుకుంటే ఎలాంటి చీడ పీడలు లేకుండా మంచి దిగుబడి వస్తుందని భక్తుల నమ్మకం. వార్షికోత్సవం సమయంలోనే కాకుండా ఏడాది పొడవునా దేవాలయానికి భక్తులు వచ్చి తమ మొక్కులను చెల్లించుకుంటారు. ఈ సంవత్సరం ఆదివాసీ కళకారుల చేత మహాభారతం, పంచ పాండవుల కథలు ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించే జాతర ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు తెలిపారు.



దంతన్‌పల్లి భీమన్న దేవాలయం



ఎఫ్ఆర్ఓ పుండలిక్‌ను సన్మానిస్తున్న ఉపసర్పంచ్ కార్తీక్, మధుకర్

## అడవులు, పక్షుల ప్రాముఖ్యతపై అవగాహన

**ఇచ్చోడ, జనవరి 7, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని నర్సాపూర్ గ్రామంలో ఎఫ్ఆర్ఓ పుండలిక్ గ్రామస్థులకు పర్యావరణంలో అడవులు, పక్షుల ప్రాముఖ్యతను వివరించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పర్యావరణానికి మేలు చేసే పనులపై అవగాహన కల్పించారు. అటవీ ఉత్పత్తులను సక్రమంగా ఎలా ఉపయోగించుకోవాలి, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యతను వివరించారు. అనంతరం నర్సాపూర్ ఉపసర్పంచ్ కార్తీక్, మధుకర్ గ్రామస్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరణ చేస్తున్న డాక్టర్ ఉపేందర్ జాదవ్

## నూతన తెలంగాణ మెడికల్ హెల్త్ క్యాలెండర్ ఆవిష్కరణ

**ఉట్నూర్, జనవరి 7,ప్రభాతవార్త :**

పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఉట్నూర్‌లో తెలంగాణ మెడికల్, హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల క్యాలెండర్ ను బుధవారం ఆసుపత్రి సూపరి డెంట్ డాక్టర్ ఉపేందర్ జాదవ్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. అయన మాట్లాడుతూ ఏ ఉద్యోగులు ఉన్న సరే మన విధి ని కాపాడుకుంటూ ప్రజలతో కలిసి మెలిసి ఉండి పని చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంకంటి సుభాష్,ప్రభుత్వ ఆసుపత్రి డిహెచ్ డా.కపిల్ నాయక్, డా.మహేందర్, డా.మమత, కుసుమ, సాజీద్, శ్రీలత, అశ్విని మహేష్, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి జాతరకి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలి

### - కొత్తపల్లి సర్పంచ్ దిగంబర్

**ఉట్నూర్, జనవరి 7,ప్రభాతవార్త:**

నార్నూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామం దీక్ష గురు ప్రేమ్ సింగ్ మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించుబోతున్న జాతరకి పోలీస్ బందోబస్త్ ని ఏర్పాటు చేసి శాంతి భద్రతాలను కాపాడాలని కొత్తపల్లి సర్పంచ్ దిగంబర్ అన్నారు. బుధవారం అనంతరం శాలువాలతో సన్మానించి, ఇన్విటేషన్ కార్డు అందించి అహ్వా నించారు. ఈ కార్యక్రమం లో నార్నూర్ ఎస్ ఐ, శ్యామ్ సుందర్, కుపల్, రోహిదాస్ తదితరులు ఉన్నారు.




ఏఎస్పీ కాజన్‌ని కలిసి సన్మానిస్తున్న సర్పంచ్ దిగంబర్




జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో పాల్గొన్న అధికారులు విద్యార్థులు

## జిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ రహదారి మాసోత్సవ కార్యక్రమం

**ఇచ్చోడ, జనవరి 7, ప్రభాతవార్త:**

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రత మాసోత్సవ కార్యక్రమం జరిగింది.మండలంలోని అన్ని అన్ని ప్రభుత్వపాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు.వ్యాసరచన, ఉపన్యాసం ,రంగోలి, నాటికలు అను నాలుగు అంశాలలో తమ ప్రదర్శనలను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా రవాణా శాఖ అధికారి (ఆర్టీవో) శ్రీనివాస్ మరియు మరియు విశిష్ట అతిథిగా శ్రీ రాజేశ్వర్ గారు , ఆదిలాబాద్ సీనియర్ రవాణా శాఖ అధికారులు ఆలే శ్రీనివాస్, ప్రదీప్ ఎంవిఐ, శ్వేత ఏఎంవిఐ ,విద్యాశాఖ సెక్టోరల్ అధికారి ఉప్కం తిరుపతి , హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, ఎంఈఓ బిక్కు, ఇచ్చోడ సి హెచ్ ఓ డా.బ్రహ్మానంద రెడ్డి గారు పాల్గొన్నారు. అనంతరంజ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రహదారి భద్రత అంశంపై ఆవశ్యకతను గురించి మాట్లాడుతూ హెల్మెట్ ధరించాలి సీటు బెల్టు ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలి . సెల్ఫోన్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్ అసలు చేయకూడదు మైనర్లు అసలే వాహనాలు నడపకూడదు, అంటూ రాహవీర్ పథకాన్ని గురించి రవాణా శాఖ అధికారి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి తక్షణ వైద్యశాల అందించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని ఎవరైనా ప్రమాదం జరిగిన గంటలోపు అనగా గోల్డెన్ అవర్ లో ప్రమాద బాధితులని సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి గాని ప్రైవేట్ హాస్పిటల్ కానీ తీసుకెళ్లి విషయాన్ని పోలీసులకు తెలియజేసి సకాలంలో వైద్యం అందేటట్లుగా చూసినట్లయితే 25వేల రూపాయల బహుమతి మరియు ప్రశంస పత్రాలు ప్రభుత్వం తరఫున అందజేయబడతాయని తెలియజేశారు. అంతేకాకుండా ఎటువంటి ఇబ్బందులు పోలీసుల పక్షాన ఉండవని ఈ సందేశాన్ని పిల్లలకు ఇవ్వడం జరిగింది. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను బహుకరించారు. అనంతరం రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## మిషన్లు రావనే విబి జి.రామ్.జి బిల్లును వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### - రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

**మంచిర్యాల,జనవరి 7, ప్రభాతవార్త**

ఉపాధి హామీ పథకం కింద పేదలకు మరిన్ని పని దినాలు కల్పించి వారికి ఆదాయాన్ని పెంచాలనే ఉద్దేశంతో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విబి జి.రామ్.జి బిల్లు పై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని బుధవారం రోజు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ బిజెపి మంచిర్యాల జిల్లా కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు ఉపాధి కల్పించి వారికి మరింత ఆర్థిక ప్రయోజనం కల్పించాలనే ఉద్దేశం తో మోదీ తీసుకువచ్చిన విబి జి.రామ్.జి బిల్లును కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించడం సిగ్గు చేటు అని అన్నారు. రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ నాయకులు బిల్లు పై అవగాహన లేకుండా మాట్లాడుతూ ప్రజల్లో తప్పుడు అపోహాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఈ బిల్లు కి పెట్టిన పేరు పై తప్పుడు ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గతంలో ఈ బిల్లుకు ఉన్న పేర్లను తెలుసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ గారు పేరు కంటే ముందు నెహ్రూ పేరు ఉండేదని మరి ఆ పేరును అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు మార్చిందని ప్రశ్నించారు. ఈ బిల్లు వికసిత్ భారత్ లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉంటున్న ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించి వారికి గతంలో ఉన్న 100 రోజులు ఉన్న పని దినాలను 125 రోజులు వారికి మరింత ఆర్థిక లబ్ది చేకూర్చే విధంగా ఈ బిల్లు రూపొందించారు అని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు ఈ బిల్లు పై తప్పుడు ఆరోపణలు మానేయాలని హితువు పలికారు. ప్రజలు ఎవరు కూడా ఈ బిల్లు పై ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని నరేంద్ర మోదీ ప్రభుత్వం నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తూ భారత దేశాన్ని ప్రపంచంలోనే నంబర్ 1 దేశంగా చేయడానికి పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోలి రాము, వెరబెల్లి రవీందర్ రావు, ముత్తె సత్తన్న, జోగుల శ్రీదేవి, కమలాకర్ రావు, బియ్యాల సతీష్ రావు, మోటపలుకుల తిరుపతి, మాధవరపు వెంకట రమణ రావు తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వద్దు


## - ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:**

రెవెన్యూ శాఖ పరిధిలోని పెండింగ్ దరఖాస్తులు, భూ సమస్యలు, వివిధ సంక్షేమ పథకాలతో సంబంధం ఉన్న వినతులను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, సర్వే శాఖల అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఈ మేరకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా భూభారతి కింద 60 రోజులకు మించి పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. సదాబైనామా దరఖాస్తులు, అసైన్డ్ భూముల సమస్యలు, రెవెన్యూ సదస్సులలో వచ్చిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. అదేవిధంగా ఎస్ఐఆర్, ఎలక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. రైతు ఆత్మహత్యలు, పిడుగుపాటు మరణాలు, హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించిన నివేదికలను త్వరగా పూర్తిచేసి బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి పెండింగ్లో ఉన్న కుల ధృవీకరణ పత్రాల జారీ, బాధితుల బ్యాంక్ ఖాతాల వివరాల సేకరణ వంటి అంశాలను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి అంశంపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పారదర్శకంగా ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ యువరాజ్ మర్మాట్, డిప్యూటీ కలెక్టర్ వంశీ కృష్ణ, ఆర్డీఓ స్రవంతి, సర్వే ల్యాండ్ సహాయ సంచాలకులు ప్రభాకర్, వివిధ మండలాల తహసీల్దార్లు, సర్వేయర్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా



## పదో తరగతి వార్షిక పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

**ఆసిఫాబాద్, జనవరి 7, ప్రభాతవార్త**

పదో తరగతి వార్షిక పరీక్షలలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలనిజిల్లా అదనపు కలెక్టర్, జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మండల విద్యాశాఖ అధికారులు, టూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులతో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో శత శాతం సాధన 2.0 కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి వార్షిక పరీక్షలలో శత శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా మండల విద్యాధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.పదో తరగతిలో ఈ 3 నెలలు కీలకమని, సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులు ఇంటి వద్ద మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండేలా పేరెంట్స్ కమిటీ సమావేశంలో తల్లిదండ్రుల దృష్టికి తీసుకువచ్చి అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్ఎ 1 పరీక్షలు ఉత్తీర్ణతను బేరీజు వేసుకోవాలని, సబ్జెక్టులలో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యార్థులకు విద్యాబోధన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ప్రణాళికా సమన్వయకర్త శ్రీనివాస్, కస్తూరిబా గాంధీ విద్యాలయాల ప్రత్యేక అధికారులు, ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాల్లు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు సన్మానం

**బజార్‌హత్నూర్, జనవరి 07, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బజార్‌హత్నూర్‌లో బుధవారం స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ పరచ సాయన్న, ఉప సర్పంచ్ కొంగర్ల శారద రాజన్న లకు ప్రధానోపాధ్యాయులు జే భూమన్న, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదువుకొని, ఇదే గ్రామానికి మూడు సార్లు సర్పంచ్‌గా గెలిపించినందుకు గ్రామస్తులకు ఎంతో రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే భూమన్న, ఉపాధ్యాయ బృందం అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నవనీత, మండల యువజన సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## ఖాళీ స్థలాన్ని కబ్జా చేసిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలి

**బెల్లంపల్లి, జనవరి 07, ప్రభాతవార్త**




బెల్లంపల్లి పట్టణంలోని చౌడేశ్వరి ప్రాంతంలో ఉన్నటువంటి ఎస్సీ కార్పొరేషన్ అధ్వర్యంలో ఉన్నటువంటి దుకాణ సముదాయాల వెనక ఉన్నటువంటి ఖాళీ స్థలాన్ని కబ్జా చేసి ఇంటి నంబర్ పొందిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిఏఓ హన్మంతరావు కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం బెల్లంపల్లి పట్టణంలో ఎస్సీ కార్పొరేషన్ వారు 6 రూముల దుకాణ సముదాయాన్ని నిర్మించడం జరిగింది. గత 15 సంవత్సరాల వరకు కూడా కార్పొరేషన్ అధికారులు వేలం పాట నిర్వహించి అర్హులు అయిన దళిత నిరుద్యోగులకు కేటాయించే వారు కానీ కొంత మంది అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆ దుకాణాలను పట్టించుకోక పోవడంతో శిథిలావస్థకు చేరే పరిస్థితులు కనపడుతుంది. గత సంవత్సరం కూడా అధికారులు వేలం నిర్వహిస్తున్నాము అని కొంతమందికి అధికార పార్టీ నాయకులకు దుకాణాలు కేటాయించగా వారు ఎవరికి సబ్ లీజ్‌కి ఇచ్చారో వారి ప్రభుత్వానికి ఎంత కడుతున్నారో కూడా తెలియని పరిస్థితి ఉంది. ఇదే అదునుగా భావించిన కొంత మంది కబ్జా దారులు దుకాణ వెనకాల ఉన్నటువంటి స్థలాన్ని కబ్జాచేయడం జరుగుతుంది. మొన్నటికి మొన్న అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కాంగ్రెస్ అద్యక్షుడు ఆ వెనకా స్థలాన్ని కబ్జా చేసి ఇంటి నంబర్ (20345) కూడా పొందారు అంటే అధికారుల నిరక్ష్యంగా స్పష్టంగా కనపడుతుంది కావున కబ్జా చేసిన నాయకులు, మరియు ఎలాంటి విచారణ చేయకుండా ఇంటి నంబర్ కేటాయించిన వారిపై చర్యలు తీసుకోవాలని, కబ్జా చేసిన ప్రభుత్వ భూమిని మీ అధీనంలోకి తీసుకుని దళిత నిరుద్యోగులకు కేటాయించాలి అని బిఆర్ఎస్వి పక్షాన డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. అలాగే బెల్లంపల్లి నియోజకవర్గాన్ని అనుకోని ఉన్నటువంటి ఓపెన్ కాస్ట్ గనుల్లో బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ పీఏలు, ఎక్స్రెస్ కంపెనీ ప్రతినిధులు విరేశం ఎలాంటి అర్హతలు లేని వారికి కేవలం దనర్జనే ధ్యేయంగా 30వేల నుండి 50వేల వరకు వసూలు చేస్తూ బెల్లంపల్లి నియోజకవర్గంలో ఉన్నటువంటి నిరుద్యోగులను మోసం చేయడం జరుగుతుంది. కావున ఎమ్మెల్యేను బిఆర్ఎస్వి డిమాండ్ చేస్తున్నాము. అలాంటి వారిపై వెంటనే చర్యలు తీసుకొని అర్హులు అయిన నిరుద్యోగులకు వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి అని లేని యెడల బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని నియోజకవర్గ నిరుద్యోగులతో కలిసి ముట్టడి చేస్తాం అని బిఆర్ఎస్వి తరుపున తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి ప్రధాన కార్యదర్శి బుద్ధర్తి సుమంత్, కార్యదర్శి వడ్డేపల్లి నితీష్, నాయకులు దాగం చరణ్, సుంకరి నరేష్, తరుణ్, సాయి కిరణ్, గోపాల్, కిరణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్మల్ ఉత్సవాల నిర్వహణలో జిల్లా ప్రజలు తమ అభిప్రాయాలు, సలహాలు అందించాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్‌రూరల్, జనవరి 7, ప్రభాతవార్త:**

నిర్మల్ ఉత్సవాల నిర్వహణలో జిల్లా ప్రజలు తమ అభిప్రాయాలు, సలహాలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రజలను కోరారు. ఈ నెల 19 తేదీ నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్న నిర్మల్ ఉత్సవాల నిర్వహణ కోసం ప్రజలు, తాము కేటాయించిన క్యూ ఆర్ కోడ్ ను ఉపయోగించి, తమ అమూల్యమైన సలహాలు, అభిప్రాయాలు, సూచనలు అందించాలని తెలిపారు. ప్రజల సూచనల ద్వారా నిర్మల్ ఉత్సవాలను సమర్థవంతంగా నిర్వహించగలుగుతామని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యం ద్వారా నిర్మల్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుకోగలుగుతామని కలెక్టర్ తెలిపారు.



## గొర్ల పంపిణీ నిరంతరాయంగా కొనసాగాలి

**బజార్‌హత్నూర్, జనవరి 07, ప్రభాతవార్త:**

ఆదిలాబాద్ జిల్లా గొర్ల సహకార సంఘం అధ్యక్షులు గవ్వల సాయి చైతన్య, కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ రాజర్షి షాను బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ గొర్ల పంపిణీ నిరంతరాయంగా కొనసాగించాలని కలెక్టర్ కోరారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారని సహకార సంఘం అధ్యక్షులు గవ్వల సాయి చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కేమ రాకేష్, వెంకటేష్, గోవర్ధన్ యాదవ్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.



## బండి సదానందం, ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి వివేక్

**మందమర్రి, జనవరి 07, ప్రభాతవార్త**

ఇటీవల మాతృవియోగానికి గురైన అఖిల భారత యాదవ మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బండి సదానందం యాదవ్, అలాగే కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, టీపీసీసీ ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ కుటుంబాన్ని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకట స్వామి బుధవారం పరామర్శించారు. అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన వారి తల్లి బండి లింగమ్మ మృతికి మంత్రి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని గాంధీనగర్‌లో ఉన్న బండి ప్రభాకర్ యాదవ్ నివాసానికి చేరుకున్న మంత్రి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్పు మాటలు చెప్పారు. ఈ కష్ట సమయంలో కాంగ్రెస్ పార్టీ బాధిత కుటుంబానికి అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిసిన మందమర్రి హెచ్.ఎం.ఎస్. వైస్ ప్రెసిడెంట్

**మందమరి జనవరి 7 ప్రభాతవార్త**

హెచ్.ఎం.ఎస్. జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ సమక్షంలో, మందమర్రి ఏరియా నూతన వైస్ ప్రెసిడెంట్ బెడ్డల విజయ్‌కుమార్ హెచ్.ఎం.ఎస్. అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘ కార్యకలాపాలు, కార్మికుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై పరస్పర చర్చ జరిగింది.ఈ సమావేశంలో నాయకులు పుల్లూరి మహేష్, నేరేటి కార్తీక్‌తో పాటు పలువురు హెచ్.ఎం.ఎస్. నాయకులు పాల్గొన్నారు. సంఘాన్ని మరింత బలోపేతం చేసి కార్మికుల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని నాయకులు అభిప్రాయపడ్డారు.





మాట్లాడుతున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని



కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

**ఆసిఫాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఎన్నికల నిర్వహణలో భాగంగా చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ చేపట్టాలని తెలిపారు. ఇందులో భాగంగా ఎన్నికల అధికారుల విధుల కేటాయింపు, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు ఇతర ప్రతి అంశంపై పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో 20 వార్డులు, కాగజ్ నగర్ మున్సిపాలిటీలో 30 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఈ క్రమంలో ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించి అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పోలింగ్ కేంద్రాల జాబితా, ఫోటో ఓటర్ జాబితాలను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రం, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా అధికారుల సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్లు గజానన్, రాజేందర్, పట్టణ ప్రణాళిక అధికారి యశ్వంత్, కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు ఆర్థిక బలం... చేప పిల్లల పంపిణీ

**పెంచికల్ పేట్, ప్రభాతవార్త:**

మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలన్నా లక్ష్యంతో ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తుందని జిల్లా మత్స్య శాఖ ఫీల్డ్ అధికారి మధుకర్ తెలిపారు. బుధవారం పెంచికల్ పేట్ మండలంలోని ఉచ్చమల్లవాగు జలాశయంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులకు స్థిరమైన ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అని, అందజేస్తున్న చేప పిల్లలను సద్వినియోగం చేసుకొని



దాణా సక్రమంగా వెచ్చిస్తే మంచి లాభాలు పొందవచ్చని సూచించారు. మొత్తం 93,500 చేప పిల్లలను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు బొట్టుపల్లి కృష్ణవేణి, చౌదరి శ్రీనివాస్, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు సోమన్న, కార్యదరి మల్లేష్, ఉప సర్పంచ్ నానాజీ పంచాయతీ కార్యదర్శి జయ శ్రీ, నాయకులు బండన్న, గంగారాం, మత్స్యకారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

**కెరమెరి జనవరి 7 ప్రభాతవార్త:**

కాగజ్‌నగర్ మున్సిపల్ కార్మికులకు పెండింగ్లో ఉన్న పిఎఫ్ 2 కోట్లు ఐదు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలి సిఐటియు కెరమెరి మండల కన్వీనర్ కుటికెల ఆనంద్ రావు అన్నారు బుధవారం మండల కేంద్రంలోని విలేకరులతో మాట్లాడారు. కాగజ్ నగర్ పట్టణ మున్సిపల్ కార్మికులు గత 17 రోజులుగా చేస్తున్న సమ్మె కు గ్రామపంచాయతీ యూనియన్ సంపూర్ణ మద్దతును తెలియజేస్తూ కాగజ్నగర్ మున్సిపల్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న ఐదు నెలల వేతనాలు పిఎఫ్ రెండు కోట్ల



రూపాయలు వెంటనే చెల్లించాలని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాగజ్నగర్ పట్టణ స్థానిక మున్సిపల్ కమిషనర్ జిల్లా కలెక్టర్ స్పందించి చొరవ తీసుకోవాలన్నారు లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మికులు తరలివచ్చి కలెక్టర్ కార్యాలన్నీ ముట్టడిస్తామన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి న్యాయం చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్లుసిఐటియు మండల కో కన్వీనర్ మడవి అనిల్ కుమార్ సంతోష్ నగేష్ స్వామి వెంకటేష్ గోపీనాథ్ రమేష్ రవి పాల్గొన్నారు

## టిఎస్‌టీయూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడగొండ, జనవరి 7, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, ఆదిలాబాద్ జిల్లా 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌లను బుధవారం నెరడిగొండ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి ఉపాధ్యాయులు




క్యాలెండర్‌లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

పాత్ర కీలకమైందని, అన్ని శాఖల్లో పని చేస్తున్న అధికారులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌టీయూటీఎఫ్ అధ్యక్షుడు రాథోడ్ సుభాష్, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, కార్యదర్శులు యూ లింగం, శివలీల, కోశాధికారి ఉదయ్ కిరణ్, మండల బాధ్యులు బాపురావ్, ఈశ్వర్, చంద్రశేఖర్, హేమలత, శోభారాణి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు

## గ్రామాభివృద్ధికి అత్యున్నత ప్రాధాన్యత

**- బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**

**బజార్‌హత్నూర్, జనవరి 7, ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నట్టు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ తెలిపారు. బజార్‌హత్నూర్ మండలంలోని కండ్లీ గ్రామంలో 22 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవనానికి సర్పంచ్ జాదవ్ అనిత రాంకిషన్‌తో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు ఏర్పడటం వల్ల పాలన మరింత పారదర్శకంగా సాగుతుందని



చెప్పారు. ప్రజలకు పాలన వ్యవస్థ మరింత చేరువగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బజార్ హత్నూర్ మండల అధ్యక్షుడు జెల్కే పాండురంగ్, నందు కుమార్, మాజీ పాక్స్ చైర్మన్ మందుల రమేష్, పాక్స్ మాజీ డైరెక్టర్ గవ్వల రాజు యాదవ్, బొమ్మెత నర్సయ్య, సురేష్, గణేష్ జాదవ్, సూర్యవంశీ పండురంగ్, రాములు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, యువ నాయకులు యండి సద్దాం, రాం లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.